క్లుప్తంగా

ఆలోచించి ఓటు వేయాలి


మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

పాలకుర్తి: రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ కోరారు. సోమవారం బసంత్‌నగర్ వర్కర్స్ క్లబ్ ఆవరణలో అభిమానులు, మద్దతుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో తాను ఎమ్మెల్యేగా ప్రారంభించిన పనులు ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు ఆడెపు రాజేశం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నాయకులు పత్తి సంజీవ్, మాదాసు రాజేశం, పొన్నం నరేష్, సదానందం, బోదాసు సతీశ్, శ్రీనివాస్, హరీశ్, నర్సయ్యలతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సోమారపు అభిమానులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

సన్మానం

పాలకుర్తి: అగ్నిపథ్ ద్వారా ఆర్మీకి ఎంపికైన మండలకేంద్రానికి చెందిన అభిరామ్ గౌడ్, వినయ్ యాదవ్‌ను సోమవారం సర్పంచ్ దుర్గం జగన్ ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువకులను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి వారిని అభినందించారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఎంపీటీసీ కుమార్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్: మండలంలోని చిన్నకల్వల గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా సోమవారం ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సదయ్యగౌడ్ శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ సంపత్, అధ్యక్షుడు కిష్టయ్యగౌడ్, గుర్రం సత్తయ్య, శ్రీనివాస్, తిరుపతి, తదితరులున్నారు.

జీపీ కార్యాలయంలో స్టీల్ వస్తువులు

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రజలకు ఉపయోగపడే స్టీల్ వస్తువులను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తాటికొండ శంకర్ తెలిపారు. ఇంట్లో ఎలాంటి శుభకార్యాలు జరిగినా గ్రామ పంచాయతీ కార్యాలయంలోని స్టీల్ ప్లేట్స్, గ్లాస్‌లు ఉచితంగా తీసుకెళ్లి మళ్లీ పంచాయతీ కార్యాలయంలో అందించాలన్నారు.

నివాళి

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయ కాలనీలో సోమవారం భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిని నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్, దామెర శంకర్, కార్పొరేటర్ దయాకర్, కో–ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, సంస్థ సభ్యులు దయానంద్ గాంధీ, సురేంద్ర నెహ్రూ, సీహెచ్ ఉపేందర్, మేజిక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రానికి తరలిన రక్తదాతలు

కమాన్‌పూర్: జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండలకేంద్రానికి చెందిన పలువురు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఏసీపీ ఎడ్ల మహేశ్ అభినందించారు.

జూలపల్లి: గాంధీ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐటీఐ మైదానంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మండలకేంద్రంతో పాటు గ్రామాల నుంచి యువకులు, మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసాపత్రం అదించడంతో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

పాలకుర్తి: జిల్లాకేంద్రంలో సోమవారం పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బసంత్‌నగర్ పరిధిలో మొత్తం 674 మంది దాతలు రక్తదానం చేసినట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 7 పోలీస్‌స్టేషన్లుండగా పెద్దపల్లి, సుల్తానాబాద్ రెండు ఠాణాలు టౌన్ పోలీస్‌స్టేషన్‌లు కాగా మిగిలిన 5 రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో బసంత్‌నగర్ పరిధి నుంచి వెళ్లి దాతలు రక్తదానం చేశారన్నారు.

వినతిపత్రం అందజేత

గోదావరిఖనిటౌన్: పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం, గౌడ కులస్తులకు భవన నిర్మాణం కోసం ఆదివారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన దశాబ్ధి ప్రగతి సభలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రవిగౌడ్, కార్పొరేషన్ అధ్యక్షుడు గడ్డం శ్యాంకుమార్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మంద రమేశ్ గౌడ్, కొమురయ్య గౌడ్, శంకర్‌గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎలిగేడులో గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు

మహాత్మునికి ఘన నివాళి

పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, చిత్రపటానికి, విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన బాట లో నడవాలని ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు సూచించారు. అనంతరం గాంధీ సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ..


కాల్వశ్రీరాంపూర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న సిబ్బంది


యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న సర్పంచ్


ఫెర్టిలైజర్‌సిటీ: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ధర్మారం: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ


ముత్తారం : గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీపీ ముత్తయ్య, తదితరులు


జూలపల్లి: చీమలపేటలో పారిశుధ్య కార్మికులకు సన్మానం


గోదావరి ఖని టౌన్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు


యైటింక్లయిన్‌కాలనీలో కాంగ్రెస్ నాయకులు..

అవయవదానానికి ముందుకు రండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దపల్లిరూరల్: అవయవదానానికి ప్రజలు ముందుకురావాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. అమర్‌చంద్ కల్యాణ మండపంలో సోమవారం సదాశయ ఫౌండేషన్ సంస్థ 15వ వార్షికోత్సవం నిర్వహించారు. నేత్ర, అవయవదానంపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు అందరిలో స్ఫూర్తి నింపుతున్నాయన్నారు. 108 మంది అవయవదాతల కుటుంబీకులను సత్కరించారు. ఫౌండేషన్ కళాకారులు శంకర్, బాణయ్య, రవివర్మ తదితరులున్నారు.

బీజేపీ సంబరాలు

ముత్తారం: తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ కాసార్లగడ్డ బస్టాండ్ చౌరస్తాలో సోమవారం బీజేపీ నాయకులు సంబరాలు జరిపారు. మంథని బీజేపీ ఇన్‌చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు సంబరాలు నిర్వహించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. నాయకులు అమ్ము శ్రీనివాస్, దేవునూరి కొంరయ్య, కక్కెర్ల మహేశ్, కుమార్, ఎర్ర నరేశ్, తాడూరి శ్రీనివాస్, బొడ్డు సారయ్య, కాసిపొజ్జుల మల్లయ్య, పిట్టల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ది మోసపూరిత పాలన

పెద్దపల్లిరూరల్: మోసపూరిత పాలనతో బీఆర్‌ఎస్ ప్రజలను మభ్య పెడుతుందని జెడ్పీటీసీ సభ్యుడు గంట రాములు ఆరోపించారు. పెద్దపల్లిలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. లక్షలాది రూపాయలతో మానేరునదిపై నిర్మించిన చెక్‌డ్యాంలు కూలిపోయాయంటే పనుల్లో నాణ్యత ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. నాయకులు నాగరాజు, ఐలయ్య, రవియాదవ్, అనిల్, శ్రీనివాస్, సాయి, మహేశ్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం


సుద్దాలలో పర్యటిస్తున్న దాసరి ఉష

సుల్తానాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మండలంలోని సుద్దాలలో మన ఊరు–మన ఉష కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటా తిరుగుతూ బీఎస్పీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలపై వివరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బీఎస్పీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ నియోజకవర్గానికి రూ.136కోట్లు విడుదల చేశామని చెప్పారే తప్ప ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పలేదన్నారు. ఓట్లకోసం ప్రజలను మభ్యపెట్టేందుకే పెద్దపల్లి బస్‌డిపో, గర్రెపల్లి, కొలనూర్‌ను మండలంగా ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు బాబు, డివిజన్ అధ్యక్షుడు దుర్గయ్య, ఉపాధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి అనిల్ కోశాధికారి రియాజ్, నాయకులు శోభ, చంద్రశేఖర్ తదితరులున్నారు.

పెద్దపల్లి రూరల్: నియోజకవర్గ పరిధిలోని పలు పార్టీల నాయకులు పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమంలో బీఎస్పీలో చేరారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ఐత శ్రీనివాస్, మహేశ్, నర్ర సదయ్య, పోచాలు, కొమురయ్య, లచ్చయ్య, రవి, నర్సయ్యతోపాటు పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు. బీఎస్పీ నాయకులు అఖిల, చంద్రశేఖర్, అనిల్, రమేశ్, శ్రీధర్, శ్రీనివాస్, లక్ష్మణ్, మహేందర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి


గోడ గడియారం అందజేస్తున్న సురేశ్

సుల్తానాబాద్ : పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పార్లమెంట్ విస్తారక్ కుమ్మరి సురేశ్, సీనియర్ నాయకురాలు మాతంగి రేణుక అన్నారు. సోమవారం మున్సిపాలిటీ బూత్ సమావేశం పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చూడాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పాలాస సంపత్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు చిట్టవేణి సదయ్య, ఉషన్న అన్వేష్, బుర్ర సతీశ్ గౌడ్, వీరగోని కిరణ్, శానగొండ తిరుపతి, మెండ శంకరయ్య, సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గజభీంకార్ పవన్, గుడ్ల వెంకటేశ్, ఉపాధ్యక్షుడు సతీశ్, అధికార ప్రతినిధి భూసారపు శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షుడు దరాడే శ్యామ్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు లచ్చయ్య, బూత్ అధ్యక్షుడు కుమార్, సుధాకర్, కొమురయ్య, రాజేశం, నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదలకు మేలు

మంథని: బీజేపీతోనే పేదలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథనిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ములుగు జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మారుస్తుంటే బీజేపీ తెలంగాణకు బాసటగా నిలుస్తుందని, రానున్న ఎన్నికల్లో కేంద్రంతోపాటు తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. పట్టణ శాఖ అధ్యక్షుడు బూడిద తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతికుమార్, నియోజకవర్గ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బొసెల్లి మౌలిక, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం

కాల్వ శ్రీరాంపూర్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని తెలుపుతూ మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టామని మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ పేర్కొన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు బాజీపటేల్, రాంచంద్రం, మునీర్, దేవేందర్, కట్కూరి రాజిరెడ్డి, జబ్బని రాజమల్లు, సుధాకర్, మొండయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లెలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కనుకుంట్ల ఆంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ప్రచారంలో గ్రామశాఖ అధ్యక్షుడు మల్లెత్తుల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ రేషవేని లింగయ్య, నాయకులు కొమ్మ ఐలయ్య, మల్లేశం, అక్షక్ రావు, సతీశ్, నంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లెలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణరావును గెలిపించాలని సర్పంచ్ పిట్టల సరిత ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు కందుల అశోక్, యాదగిరి సమ్మయ్య, కందుల రమేశ్, వార్డుసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందినికి అభినందన

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనందిని ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయిలో అండర్ 14 అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమంతి సాధించింది. శనివారం రాత్రి కరీంనగర్‌లో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఆనందినిని అభినందించారు.

గడప గడపకూ కాంగ్రెస్

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప, గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు, చేపట్టనున్న సంక్షేమపథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్శరాములు గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ పుల్లారావు, రాజేందర్, మల్లేశం యాదవ్, కొండ రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం కోసమే బస్తీ దవాఖానాలు


మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ శరణ్య

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ మాతం కాలనీలో బస్తీ దవాఖానాలో సోమవారం ఆయుష్మాన్ సభ ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ శరణ్య మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజల సౌకర్యార్థం కోసమే ప్రభుత్వం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పిస్తున్న వసతులను ప్రజలకు అవగాహన కల్పించారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే బస్తీ దవాఖానలో వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ జ్యోతి రమేశ్, ఆర్పీలు, ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

పెద్దపల్లిరూరల్: నియోజకవర్గంలోని 88 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 33.74లక్షల చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటయ్యేనా ?

- ఐదేళ్ల క్రితం మండలానికి సబ్‌స్టేషన్ మంజూరు
- కటికెనపల్లిలో ప్రభుత్వ స్థలం గుర్తింపు
- పంచాయతీ తీర్మానం తీసుకోవాలని ఆర్డీవో, తహసీల్దార్‌కు కలెక్టర్ లేఖ
- లో వోల్టేజీతో రైతుల ఇబ్బంది


అధికారులు గుర్తించిన ప్రభుత్వ స్థలం

ధర్మారం: మండలంలోని కటికెనపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానం అడ్డు రావడంతో ప్రభుత్వం రూ.49 లక్షలతో చేపట్టనున్న నిర్మాణ పనులు ఆగిపోయాయి. దీంతో లోవోల్టేజీ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కటికెనపల్లి రెవెన్యూ పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో ప్రభుత్వం 2018 ఆగస్టు 30న మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కటికెనపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలోకి బంజేరుపల్లి, పెర్కపల్లి, బంజేరుపల్లి తండా బి గ్రామాలున్నాయి. బంజేరుపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిలేని కారణంగా పెర్కపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలో సబ్‌స్టేషన్‌కు అనుకూలంగా ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. పాఠశాల సమీపంలో సబ్‌స్టేషన్ నిర్మిస్తే ప్రమాదకరంగా ఉంటుందని గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. దీంతో సదరు అధికారులు ఈ నాలుగు గ్రామాల్లో ఎక్కడైనా అనుకూలంగా ప్రభుత్వం స్థలం ఉంటే గుర్తించాలని ఆయాగ్రామాల సర్పంచులను కోరారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో సబ్‌స్టేషన్ మంజూరు రద్దు చేయాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేయగా కటికెనపల్లి గ్రామానికి చెందిన రేండ్ల నరేశ్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 1255లో ప్రభుత్వభూమి ఉందని రెవెన్యూ అధికారులకు సూచించారు. మండల రెవెన్యూ అధికారి ఆస్థలాన్ని సందర్శించి ప్రభుత్వ భూమిగా గుర్తించారు. ఈ భూమిలో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని తేలడంతో తహసీల్దార్ జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపించారు. పంచాయతీ తీర్మానం తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్‌కు సూచిస్తూ లేఖ పంపారు. దీనిపై తహసీల్దార్ గత నెల 19న గ్రామసభ నిర్వహించిన తీర్మానం చేసి పంపించాలని సర్పంచ్‌కు సూచించారు. కాగా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన గ్రామసభలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తీర్మానం చేయలేదని రేండ్ల నరేశ్ తెలిపారు.

తీర్మాన కాపీని అందిస్తాం

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతులు ఇబ్బందిని గుర్తించి సబ్‌స్టేషన్ మంజూరు చేయించారు. నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కోసం ప్రయత్నిస్తున్నాం. అధికారులు గుర్తించిన 1255 సర్వే నెంబర్‌లో గతంలోనే గ్రామానికి చెందిన కొందరికీ పట్టాలు ఇచ్చారు. సదరు రైతులు అభ్యంతరం చెప్పుతున్నారు. వారితో మాట్లాడి రెండ్రోజుల్లో తీర్మాన కాపీని అధికారులకు అందిస్తా.

\- రాజయ్య, సర్పంచ్

'హామీలు అమలుచేయని బీఆర్‌ఎస్'


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎలిగేడు: ప్రజలు బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల మాటలు నమ్మవద్దని బీఎస్పీ మండల అధ్యక్షుడు మారం సతీశ్ యాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంతో పాటు, ధూళికట్ట తదితర గ్రామాల్లో పార్టీ బలోపేతంపై కులసంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా సతీశ్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల నిరుపేదలు బీఎస్పీకి ఓటువేయాలన్నారు. జిల్లా ఈసీ కాంపెల్లి బాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, నాయకులు దుర్గం శంకరయ్య, పల్లె ప్రశాంత్, మహేశ్ తదితరులున్నారు.